“నిజంగా నీవు నన్ను గొప్ప విషయం గురించి అడిగావు, అయితే అల్లాహ్ ఎవరికి సులభతరం చేస్తాడో, వారికి అది చాలా సులభం

ముఆద్ ఇబ్న్ జబల్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : “నేను దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారితో కలిసి ప్రయాణంలో ఉన్నాను. ఒక రోజు ఉదయం మేము ప్రయాణిస్తున్నపుడు, నేను వారికి దగ్గరగా ఉన్నాను. అపుడు నేను ఆయన సల్లల్లాహు
అలైహి వసల్లంతో ఇలా అన్నాను: “ఓ రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం!, నన్ను స్వర్గంలోనికి ప్రవేశింపజేసే, మరియు నరకాగ్ని నుండి నన్ను దూరంగా ఉంచే ఒక ఆచరణను గురించి నాకు తెలియజేయండి”. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “నిజంగా నీవు నన్ను గొప్ప విషయం గురించి అడిగావు, అయితే అల్లాహ్ ఎవరికి సులభతరం చేస్తాడో, వారికి అది చాలా సులభం. కేవలం అల్లాహ్ను మాత్రమే ఆరాధించు, ఆయనతో పాటు ఎవరినీ, దేనినీ సాటిగా నిలబెట్టకు, సలాహ్’ (నమజు) స్థాపించు, జకాత్ చెల్లించు, రమదాన్ మాసము ఉపవాసాలు పాటించు మరియు అల్లాహ్ గృహం యొక్క (కాబతుల్లాహ్ యొక్క) హజ్ చేయి”. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంఇంకా ఇలా అన్నారు: "నేను నిన్ను శుభాల ద్వారముల వైపునకు మార్గదర్శకం చేయనా! ఉపవాసం ఒక కవచం, నీరు అగ్నిని ఆర్పినట్లు దాతృత్వం పాపాన్ని ఆర్పివేస్తుంది అలాగే రాత్రి సగభాగములో మనిషి ఆచరించే సలాహ్". తరువాత ఆయన

సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆయతును పఠించినారు: “{ِ

عجا ِ ضَ مَ

ْ

لا نِ

عَ مْ هُبُونُج ُى

فَاجَ تَتَ }నుండి
మొదలుకుని {نو َ

ُلَم عْيَ {వరకు (సూరహ్ అస్’సజ్దహ్ 16-17). తరువాత ఇలా అన్నారు: "ఈ మొత్తం
విషయం యొక్క శిరస్సు, ఈ మొత్తం విషయం యొక్క మూల స్థంభము మరియు దాని శిఖరం గురించి నేను నీకు తెలియజేయనా?" దానికి నేను: “తప్పకుండా ఓ రసూలల్లాహ్! నాకు తెలియజేయండి” అన్నాను. దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "ఈ మొత్తం విషయానికి శిరస్సు ఇస్లాం, దాని మూలస్థంభము సలాహ్ మరియు దాని శిఖరం జిహాద్." తరువాత ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంఇలా అన్నారు: “వీటన్నింటినీ పట్టి ఉంచేది ఏమిటో తెలుపనా?” దానికి నేను “తప్పకుండా తెలపండి ఓ ప్రవక్తా!” అన్నాను. అపుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం తన నాలుకను పట్టుకుని “దీనిని నియంత్రణలో ఉంచుకో” అన్నారు. నేను “ఓ అల్లాహ్ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! మనం మాట్లాడే మాటలకు మనం జవాబుదారీగా ఉంటామా?” దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “నీ తల్లి నిన్ను పోగొట్టుకోను,
ఓ ముఆద్! నాలుకలు పండించే పంట తప్ప మనుషులను వారి ముఖాల మీదనో లేదా వారి ముక్కు
మీదనో నరకాగ్నిలో పడవేసేది ఏదైనా ఉందా?” [ప్రామాణికమైన హదీథుగా ధృవీకరించబడింది] [అత్తిర్మిదీ, ఇబ్న్ మాజహ్ మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

ముఆద్ రదియల్లాహు అన్హు ఇలా అన్నారు: నేను ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తో ఒక ప్రయాణంలో ఉన్నాను, మరియు ఒక రోజు మేము నడుచుకుంటూ వెళుతున్నప్పుడు నేను ఆయనకు దగ్గరగా ఉన్నాను, అపుడు నేను ఇలా అడిగాను: "ఓ రసూలల్లాహ్! నన్ను స్వర్గములోనికి ప్రవేశింపజేసే మరియు నన్ను నరకం నుండి దూరంగా ఉంచే ఆచరణ గురించి చెప్పండి." ఆయన సల్లల్లాహు అలైహి వసల్లంఇలా అన్నారు: "వాస్తవానికి నీవు ప్రజలు నిర్వహించడం కష్టతరమైన ఒక కార్యం

(సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: “నీ తల్లి నిన్ను పోగొట్టుకోను” అని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన మాటను మొదలుపెట్టారు. ఇలా అనడం వాస్తవానికి శాపనార్థం కాదు. ఇది అరబీ భాషలో ఒక విధమైన వాడుక – “ఇంత చిన్న విషయం కూడా నీకు తెలియదా, నీవు దీనిని గురించి ఎప్పుడో తెలుసుకుని ఉండవలసింది” అని ఆ విషయం పట్ల అతణ్ణి హెచ్చరించడం; ఉదాహరణకు తెలుగు భాషలో “నీ మొహం మండా” అనడం లాంటిది, ఇలా అనడం తెలుగు భాషలో అతని ముఖం నిజంగానే మండాలని పెట్టే శాపనార్థం కాదు అన్న విషయం మనందరికీ తెలుసు. తరువాత ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: “మనుషుల నాలుకలు పండించే పంటలు - అవిశ్వాసం, అపనిందలు, తిట్లు, దూషణలు, చాడీలు మాట్లాడుట - ఇవి తప్ప మనుషులను మంటల్లోకి నెట్టివేసి వారి ముఖాలపై పడేలా చేసేది మరేదైనా ఉందా?”.

https://www.sunnah.global/hadeeth/te/show/4303